క్లుప్తంగా

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

కాళేశ్వరం: గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలని సీడీపీఓ రాధిక అన్నారు. బుధవారం పోషణ మాసంలో భాగంగా మహదేవపూర్ మండలం సూరారం అంగన్‌వాడీ సెంటర్‌లో సూపర్‌వైజర్ రమాదేవి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. మెడికల్ చెకప్ విధిగా చేసుకోవాలని, గర్భిణి సమయంలో ఆహారం బాగా తీసుకొని బరువు పెరగాలన్నారు. కార్యదర్శి అంజలి, టీచర్ అంజలి, చంద్రిక, శాంతి, లక్ష్మి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

కాటారం: కాటారం మండలం దేవరాంపల్లిలో పేకాట స్థావరంపై మంగళవారం రాత్రి పోలీసులు దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు దాడులు నిర్వహించినట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. కాటారం, కొండంపేట, మహదేవపూర్ గ్రామాలకు చెందిన ఆరుగురు పేకాట రాయుళ్లను అరెస్ట్ చేసి రూ.20,040, 4 సెల్‌ఫోన్లు స్వాధీనంచేసుకున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. పేకాటరాయుళ్లపై కేసు నమోదు చేసి నగదు, సెల్‌ఫోన్‌లు సీజ్ చేసినట్లు వెల్లడించారు.

పరామర్శ

కాటారం: మండలంలో ఇటీవల వేర్వేరు కారణాలతో మృతి చెందిన పలువురి కుటుంబాలతోపాటు అనారోగ్యంతో బాధపడుతున్న వారిని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు బుధవారం పరామర్శించారు. గుమ్మాళ్లపల్లిలో కొలుగూరి సమ్మయ్య, చింతకానిలో ఆకాష్, పార్వతమ్మ మృతి చెందగా ఆయా కుటుంబ సభ్యులను మధు ఓదార్చారు. అనారోగ్యంతో బాధపడుతున్న వెంకటయ్య, మొగిలి, నాగమణిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. నాయకులు జోడు శ్రీనివాస్, ఊర వెంకటేశ్వరరావు, గాలి సడువలి, పంతకాని సద్వలి, వంగల రాజేంద్రాచారి, ఉప్పు సంతోష్, రమణ, రవి, తదితరులు ఉన్నారు.

ప్రమాద బాధితుడికి..

టేకుమట్ల: మండలంలోని బూర్నపల్లి గ్రామానికి చెందిన నేరెళ్ల రామకృష్ణగౌడ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా బుధవారం ఆయనను మండల గౌడ సంఘం నాయకులు పరామర్శించారు. ఆయన ఆరోగ్యంపై ఆరా తీశారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు బండి శ్రీనివాస్, పోశాల చందరమౌళి, పల్లెర్ల పోశాలు, పైడిపెల్లి కిరణ్, పోశాల నరేష్, కోల తిరుపతి, తదితరులు ఉన్నారు.

చికిత్స పొందుతున్న యువకుడి మృతి


కుమారస్వామి (ఫైల్)

రేగొండ: మానసిక పరిస్థితి సరిగాలేక ఓ వ్యక్తి పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన కొత్తపల్లిగోరి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తపల్లిగోరికి చెందిన సూదనబోయిన కుమారస్వామి (32) మానసిక పరిస్థితి బాగోలేక ఎన్ని ఆస్పత్రులు తిరిగినా నయం కాలేదు. దీంతో సోమవారం పురుగుల మందు తాగడంతో కుటుంబ సభ్యులు ములుగు ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లి, మెరుగైన చికిత్స కోసం వరంగల్‌లని ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతిచెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కొత్తపల్లిగోరి ఎస్సై దివ్య తెలిపారు.

ఇద్దరిపై కేసు నమోదు

అక్రమంగా గుడుంబా విక్రయిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు కొత్తపల్లిగోరి ఎస్సై దివ్య బుధవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తపల్లిగోరి మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామానికి చెందిన అజ్మీరా జయపాల్, అజ్మీరా రజిత తమ చేను వద్ద అక్రమంగా గుడుంబా తయారు చేస్తూ, విక్రయిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు బుధవారం దాడులు నిర్వహించారు. 9 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

విద్యార్థులు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి

కాళేశ్వరం: విద్యార్థులు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని మహదేవపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నర్సయ్య అన్నారు. ఎన్ఎస్ఎస్ డేను పురస్కరించుకొని బుధవారం కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి బి.రమేష్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నర్సయ్య మాట్లాడారు. పూలను పూజించే సంస్కృతి తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను తెలియజేస్తుందని తెలిపారు. ఈ సంప్రదాయాలను కొనసాగిస్తూ విద్యార్థులు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్స్ ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, మానవత సేవ దృక్పథం అలవర్చుకోవాలని అన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు అబ్దుల్ గని, ప్రసాద్, సమ్మయ్య, సదాశివ్, సదానందం, సంధ్య, శ్రీనివాస్, మహేష్, సనత్ కుమార్, కర్ణ ప్రకాశ్, మహేందర్, శ్వేత, రమాదేవి, సిబ్బంది లక్ష్మణ్, రాజయ్య, శ్రీహరి పాల్గొన్నారు.

'పల్లె' వైద్యంపై నిర్లక్ష్యం

- ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తున్న ప్రజలు
- ఆర్థికంగా నష్టపోతున్న జనం
- పట్టించుకోని వైద్యారోగ్యశాఖ


బుచ్చంపేటలో సమయానికి ముందే మూసిఉన్న పల్లెదవాఖాన

మంగపేట: మండలంలోని పల్లె దవాఖానలు ఉన్నాయని చెప్పుకోవడానికి తప్ప అవసరానికి పనికి రావడంలేదని ప్రజలు వాపోతున్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజల చెంతకే వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో మండలంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన పల్లెదవాఖానల్లో వైద్యం అందని పరిస్థితి నెలకొంది. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు స్థానికంగా మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ప్రభుత్వం ఆయా గ్రామాల్లోని ఆరోగ్య ఉపకేంద్రాల్లో ఏర్పాటు చేసిన పల్లెదవాఖానాల్లో పీహెచ్‌సీలకు సమాంతరంగా వైద్యసేవలు అందించేందుకు ఒక్కో దవాఖానకు ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలతో పాటు ప్రత్యేక వైద్యాధికారిని నియమించారు. వీరి ద్వారా ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 04 గంటల వరకు ప్రజలకు 12 రకాల వైద్యసేవలు అందించాల్సి ఉంది. కానీ, మండలంలోని పల్లెదవాఖానల్లో వైద్యం ప్రజలకు ఏమాత్రం అందడంలేదనే ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి.

కరువైన పర్యవేక్షణ

మండలంలో పల్లెదవాఖానల నిర్వాహణపై సంబంధిత వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఆది నుంచి అంతంతమాత్రమేనని చెప్పాలి. మండలంలోని నర్సింహాసాగర్, దోమెడ పల్లె దవాఖానలో వైద్యులు లేక సంవత్సరం గడుస్తుందంటే నిర్లక్ష్యం ఎంత ఉందో అర్థం చేసుకోవచ్చు. దీంతో ప్రజలు ప్రభుత్వ వైద్యం కోసం పీహెచ్‌సీలకు వెళ్లాలంటే సుమారు 20 కిలోమీటర్లకు పైగా ప్రయాణం చేయాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. అనార్యోగ సమస్యలు ఉన్న సమయంలో అంతదూరం వెళ్లలేక స్థానికంగా ఆర్ఎంపీ వైద్యులను ఆశ్రయిస్తున్నారు. సకాలంలో సరైన వైద్యం అందక అర్హతలేని ఆర్ఎంపీ వైద్యుల వచ్చిరాని వైద్యం వికటించి ప్రాణాల మీదకు తెచ్చుకుని పట్టణాలకు పరుగులు తీస్తున్నారు. తిమ్మంపేట, చెరుపల్లి, బుచ్చంపేట, పల్లె దవాఖానల్లో వైద్యులు అందుబాటులో ఉండకపోవడంతో వైద్యం అందడంలేదని ప్రజలు వాపోతున్నారు. పల్లెదవాఖానలపై ప్రజలకు ఇప్పటివరకు అవగాహన కల్పించకపోవడం, నిర్వహణపై పర్యవేక్షణ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పల్లెదవాఖానలో పీహెచ్‌సీలో అందే అన్నిరకాల వైద్య సేవలు అందుతాయన్న సమాచారం తమకు తెలియదని, కనీసం పల్లెదవాఖాన నిర్వాహణ సమాచారం తెలియదని పలు గ్రామాల ప్రజలు చెప్పడం గమనార్హం.

స్పందించని జిల్లా వైద్యాధికారి

మండలంలోని పల్లెదవాఖానాల నిర్వహణ, ప్రజలకు వైద్యం అందని విషయంపై వివరణ అడిగేందుకు జిల్లా వైద్యాధికారితో మాట్లాడేందుకు సాక్షి ఫోన్ చేయగా ఆయన స్పందించలేదు.

అందించాల్సిన సేవలు

- గర్భిణులు, పిల్లలకు బుధ, శనివారాల్లో వైద్యాధికారి పరీక్షలు నిర్వహించి అవసరమైన టీకాలు వేయాలి.
- కేన్సర్, మధుమేహం, రక్తపోటు బాధితులకు ఇక్కడే పరీక్షలు నిర్వహించి తగిన మందులు అందించాలి.
- నవజాత శిశువులు, కౌమార దశ పిల్లలు, వృద్ధులకు ప్రత్యేక సేవలు అందించాలి.
- కుటుంబ నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించాలి.
- చెవి, ముక్కు, గొంతు వ్యాధులు, కంటి సమస్యలకు పరీక్షలు, చికిత్స అందించే ఏర్పాటు చేయాల్సి ఉంది.
- మానసిక ఆరోగ్య సమస్యలున్న వారిని గుర్తించి సంబంధిత ఆస్పత్రులకు సిఫార్సు చేయాలి.
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే పథకాలు, కార్యక్రమాలను అమలు చేయాలి.

చైర్మన్ పదవి యాదవులకు కేటాయించాలి


మాట్లాడుతున్న రాజుయాదవ్

ములుగు రూరల్: రామప్ప ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ పదవి యాదవులకు కేటాయించాలని అఖిల భారత యాదవ యువజన సంఘం జిల్లా కార్యదర్శి మొర్రి రాజుయాదవ్ అన్నారు. ఈ మేరకు బుధవారం మల్లంపల్లి మండలకేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాకతీయు కాలంలో నిర్మించిన రామప్ప ఆలయ నిర్మాణంలో యాదవుల పాత్ర ముఖ్యమైందని అన్నారు. శాసనాలలో గుడి నిర్మాణంలో యాదవుల పాత్ర పొందుపర్చబడిందని చరిత్ర చెపుతుందన్నారు. రాజకీయ పార్టీలు కేవలం యాదవులను ఓటు బ్యాంక్‌గా పరిగణించడం సరికాదన్నారు. యాదవులకు సముచిత స్థానం కల్పించాలని కోరారు. దీంతోపాటు కొమురవెల్లి, ఐనవోలు మల్లన్నస్వామి ఆలయాల్లో యాదవులకు ఆలయ చైర్మన్ పదవులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు మేర్గు రాజుయాదవ్, పెంట శ్రీనివాస్, శ్రీను, ఇమ్మడి ప్రవీణ్, బోయిని సాంబయ్య, కొమ్ము అశోక్, ఇమ్మడి నరేష్, బోయిని రంజిత్, నన్నబోయిన శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సాగులో ఉన్న భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలి


వినతి పత్రం అందజేస్తున్న నాయకులు, ఆదివాసీలు

వెంకటాపురం(కె): ఆదివాసీల సాగులో ఉన్న భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని కోరుతూ బుధవారం ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా కన్వీనర్ పర్షిక సతీష్ మాట్లాడుతూ.. బోధాపురం గ్రామంలో ఆదివాసీలు సాగు చేసుకుంటున్న భూములకు హక్కు పత్రాలు ఇవ్వడంలో అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఆదివాసీలు సాగు చేసుకుంటున్న భూములు అటవీశాఖ అధికారులు అక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అటవీశాఖ అధికారులు ఆదివాసీలు సాగు చేసుకుంటున్న భూములకు అడ్డురావొద్దని కోరారు. కార్యక్రమంలో తాటి రాంబాబు, చందర్రావ్, సమ్మయ్య, శ్రీనివాసరావు, నవజీవన్‌బాబు తదితరులు ఉన్నారు.

ఆస్పత్రిలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం



ఆస్పత్రి ఎదుట మాట్లాడుతున్న సిరికొండ బలరాం

ములుగు రూరల్: జిల్లా కేంద్రంలోని ఏరియా ఆస్పత్రి కనీస మౌలిక సదుపాయాలు లేక ప్రజలు, రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం అన్నారు. జిల్లా కేంద్రంలోని ఏరియా ఆస్పత్రిని బుధవారం బీజేపీ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా బలరామ్ మాట్లాడుతూ.. వైద్యశాలలో మరుగుదొడ్లు, మూత్రశాలలు శుభ్రంగా లేక రోగులు అవస్థలు పడుతున్నారని అన్నారు. ఆస్పత్రి ప్రాంగణంలో దుర్వాసన వెదజల్లుతుందని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆస్పత్రిలో సదుపాయలు కల్పించి, సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నగరపు రమేష్, కొత్త సురేందర్, రాజ్ కుమార్, నాగరాజు, రవిరెడ్డి ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

జీఎస్టీ తగ్గింపు ధరల బోర్డులు ప్రదర్శించాలి

- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అంజద్ పాషా


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ములుగు రూరల్: తగ్గిన జీఎస్టీ ధరలను చూపే బోర్డులను షాపుల ఎదుట ఏర్పాటు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అంజద్ పాషా అన్నారు. జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించిన సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. వినియోగదారులు కొనుగోలు చేసిన వస్తువులకు వ్యాపారులు బిల్లులు ఇవ్వాలని అన్నారు. జీఎస్టీ పరిధిలోకి పెట్రోల్, డీజిల్ గ్యాస్‌ను తీసుకురావాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు ముత్యాల రాజు, కొమరయ్య, నటరాజ్, వెంట్రావ్, పుల్లయ్య తదితరులు ఉన్నారు.

కరువు భత్యం ప్రకటించాలి



భూపాలపల్లి అర్బన్: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగస్తులందరికీ కరువు భత్యం ప్రకటించాలని మాదిగ ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ బొడ్డు దయాకర్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో బుధవారం మాదిగ ఉద్యోగుల సమైక్య జిల్లా అధ్యక్షుడు హర్షం స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి దయాకర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లా కేంద్రంలో జాంబవ భవన నిర్మాణానికి మాదిగ ఉద్యోగస్తులందరూ ఆర్థిక సాయం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన కరువు భత్యం, పీఆర్‌సీని ప్రకటించాలన్నారు. వివిధ రకాల పెండింగ్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మంజూరు చేస్తూ ఉద్యోగస్తులందరికీ మనోధైర్యం కల్పించాలన్నారు. సమావేశంలో నాయకులు రాజన్న, మంద రాజు, భద్రయ్య, నాయకులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి పోరాడుదాం


చల్వాయి గ్రామ పంచాయతీ ఆవరణలో సమావేశమైన దివ్యాంగులు

గోవిందరావుపేట: దివ్యాంగులు, చేయూత పింఛన్ లబ్ధిదారుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం పై ఒత్తిడి చేద్దామని వీహెచ్‌పీఎస్ ములుగు జిల్లా కార్యదర్శి నరాల సమ్మిరెడ్డి, ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షుడు యనగందుల మొగిలి అన్నారు. దివ్యాంగులు, చేయూత పింఛన్ లబ్ధిదారుల సమస్యల పరిష్కారం కోసం చల్వాయి గ్రామ పంచాయతీ ఆవరణలో వీహెచ్‌పీఎస్ జిల్లా నాయకుడు పెదబోయిన శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం చైతన్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమ్మిరెడ్డి, మొగిలి మాట్లాడారు. గ్రామస్థాయిలో పింఛన్‌దారులను చైతన్యవంతం చేసి, స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి హామీలు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట మహాదీక్షలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం హామీల అమలులో విఫలమైతే తీవ్రమైన పరిణామాలకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ ములుగు జిల్లా నాయకులు సామ కళింగరెడ్డి, వినుకొండ సదానందం, కొమ్మిడి మహేష్, చుక్క కొంరయ్య, పడిదల అరవింద్, ఎర్రం రాజుకుమార్, మల్లారెడ్డి, రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

- డాక్టర్ యమున


మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ రదీమ

మంగపేట: మహిళలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని డాక్టర్ యమున అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వస్థ్ నారీ స్వశక్త్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పీహెచ్‌సీ వైద్యాధికారి యమున ఆధ్వర్యంలో బుధవారం మహిళలకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా గైనకాలజిస్ట్ రదీమ వివిధ గ్రామాల నుంచి వచ్చిన మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పలువురు మహిళల్లో గర్భసంచికి సంబంధించిన సమస్యలను గుర్తించారు. గర్భిణులను పరీక్షించి వారికి అవసరమైన రక్తపరీక్షలను నిర్వహించి మందులను పంపిణీ చేశారు. స్త్రీలలో వచ్చే వివిధ రకాల అనారోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు. మహిళలు ఆరోగ్యంగా ఉండేందుకు రోజు వారీగా తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రతలు, పోషక విలువలు కలిగిన అహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యసిబ్బంది, హెచ్‌వీ పద్మ, ఏఎన్ఎం, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

గాయత్రీదేవి అలంకరణలో అమ్మవారు


మంగపేట: ఉమాచంద్రశేఖరస్వామి ఆలయంలో..


మంగపేట: బోరునర్సాపురంలో..

మంగపేట: మండలంలోని వివిధ గ్రామాల్లో దేవీ శరన్నవరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. మండల కేంద్రంలోని ఉమాచంద్రశేఖరస్వామి ఆలయంలో ఉమాదేవి అమ్మవారు గాయత్రీదేవిగా.. బోరునర్సాపురంలో దుర్గాదేవి అమ్మవారు అన్నపూర్ణదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. తిమ్మంపేట, కమలాపురం, మల్లూరు, నర్సింహాసాగర్, చెరుపల్లి, రమణక్కపేట తదితర గ్రామాల్లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహాలను వివిధ రూపాల్లో అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు.

అన్నపూర్ణదేవిగా..

వాజేడు: మండల కేంద్రంలో నిర్వహిస్తున్న దుర్గామాత ఉత్సవాల్లో బుధవారం అమ్మవారిని అన్నపూర్ణ దేవిగా అలంకరించారు. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీదేవి శరన్నతరాత్రులలో భాగంగా బుధవారం అమ్మవారు లలితాదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు అర్చకులు యల్లాప్రగడ నాగేశ్వర్‌రావు తెలిపారు. స్టార్‌యూత్ వద్ద అమ్మవారు అన్నపూర్ణేశ్వరిగా, సాయిబాబా, క్రాస్‌రోడ్డులో అన్నపూర్ణదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి గాజులు, పూలు, నెలవంక, అన్నప్రసాదాలతో అలంకరించి పూజలు చేశారు. భవాని మాలధారులు కుంకుమ పూజ, శరణుఘోష తెలిపారు. భజనలు చేశారు. దీంతో ఆలయ ప్రాంగణం దుర్గామాత శరణుఘోషతో మార్మోగింది.


వాజేడు: అన్నపూర్ణాదేవిగా..


రామాలయంలో లలితాదేవికి పూజలు చేస్తున్న అర్చకులు, భవాని స్వాములు


సాయిబాబా ఆలయంలో

ఘనంగా బతుకమ్మ వేడుకలు


బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

ములుగు రూరల్: మండలంలోని జాకారం యూత్ ట్రెనింగ్ సెంటర్‌లో నిర్వహిస్తున్న సమ్మక్క–సారలమ్మ ట్రైబల్ యూనివర్సిటీలో విద్యార్థినులు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు బుధవారం విద్యార్థినులు, అధ్యాపకులు, సిబ్బంది.. తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చి ఆడిపాడారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిక బతుకమ్మ అని అధ్యాపకులు ఈసందర్భంగా పేర్కొన్నారు. బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు.

ఎంబీబీఎస్ విద్యార్థికి సన్మానం


లక్ష్మీరాజును సన్మానిస్తున్న నాయకులు, పూజారులు

ఎస్ఎస్ తాడ్వాయి : మండలంలోని మేడారం గ్రామానికి చెందిన మండపు లక్ష్మీరాజు నీట్ ఎంట్రెన్స్‌లో ర్యాంకు సాధించి ఎంబీబీఎస్ సీటు సాధించాడు. నాయకపోడు ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన లక్ష్మీరాజు మంచిర్యాల జిల్లా రామగుండంలోని సింగరేణి మెడికల్ సైన్స్ కళాశాలలో సీటు సాధించడంతో బుధవారం మేడారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నాయకపోడు సేవా సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకపోడు సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు గుండ్ల రాజు, మేడారం సమ్మక్క పూజారులు సిద్దబోయిన స్వామి, రానా రమేష్, మాజీ సర్పంచ్ చీడం బాబురావు, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా కార్యదర్శి పీరీల వెంకన్న, ట్రైబల్ మ్యూజియం క్యూరేటర్ కుర్సం రవి, ఆలం అర్జున్, ఆలం సుధీర్, రమేష్, పురుషోత్తం, సాంబశివరావు ఉన్నారు.

ఎండిన చెట్లను తొలగించాలి



మొగుళ్లపల్లి: మండలంలోని పాత ఇస్సిపేటలో బస్సులు ఆగే ప్రదేశానికి సమీపంలో ఉన్న ఎండిన చెట్లను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. పూర్తిగా ఎండిపోయిన చెట్లు ఎప్పుడు కూలుతాయోనని ప్రజలు భయందోళనకు గురవుతున్నారు. బస్సుల కోసం వేచిఉండే సమయంలో కూలితే ప్రమాదం జరుగుతందని, వెంటనే తొలగించాలని ప్రజలు, ప్రయాణికులు కోరుతున్రాను.

మలేరియా జ్వరాలపై ఆరా


వివరాలు తెలుసుకుంటున్న సునీల్‌కుమార్

వాజేడు: మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం జోనల్ ఆఫీసర్ డాక్టర్ సునీల్ కుమార్.. డెంగీ, మలేరియా జ్వరాలపై ఆరా తీశారు. స్థానిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన ఆయన రికార్డులను పరిశీలించారు. జ్వరాల తీవ్రత ఎలా ఉంది. డెంగీ, మలేరియా జ్వరాల సంఖ్యపై తెలుసుకున్రాను. జ్వరాలు రాకుండా చేపట్టాల్సిన కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట దుర్గారావు, సతీష్ కుమార్, మురళి, వాజేడు వైద్యాధికారి మహేందర్ ఉన్నారు.